''విద్య లేనివాడు వింత పశువు'' అన్నారు. మరి, చదువురానివాళ్ళు సంఘంలో నాయకులుగా చలామణీ కావడం, చదువుకున్నవాళ్ళు అసలు బ్రతకలేక పోవడం...ఈ వింత యేమిటి ?

కోటేశుకు ఏడేళ్ళ వయసున్నపుడు—

రేయ్ ! బళ్ళోకి పోతావంటరా –?'' అని అడిగాడు తండ్రి.

"నే పోనుఫో," అన్నాడు కొడుకు.

ఆ మరుసటి యేడు తనతోపాటు కూలికి రమ్మన్నాడు. ఒక రోజో, రెండు రోజులో అకాయిపోకాయిగా వెళ్ళాడు. మూడో రోజున—

''మావాడు మీకు ఏమన్నా కనపడ్డాడా ?'' అని కొడుకును గురించి వాకబుచేస్తూ వూరంతా తిరిగాడు కోటేశు తండ్రి.

తాను కటిక దర్రిద్రుడయినా, వున్నది వొక్కగానొక్కడు కాబట్టి ఆ సంతానం కొడుకు ఎట్లా బాగుపడ్తాడా అని దిగులుపడుతూ వుండేవాడు తండ్రి.

"పనీ పాటా చెయ్యకుండా కడుపులోకి కూడెట్లా వచ్చుద్దిరా ?" అని మందలించేవాడు కొడుకుని.

దులపరించుకుని వెళ్ళిపోయేవాడు కోటేశు.

తన ప్రక్కయింటివాని కొడుకు— వెంకటేశుని చూసినప్పుడు యీసుతో పళ్ళు పలిపేవి కోటేశు తండ్రికి.

"బిడ్డలంటే అట్టాగుండాలి. మట్టసంగా సదూకుంటన్నాడు. పై కొత్తదం చే. రాడూ ?" అనుకునేవాడు ఆబగా. చివరికి "ఎట్టా బతుకుతావోరా! కోటేశుతండ్రీ!" అని అనుకుంటూ ఆ దిగులుతోనే కన్ను మూశాడు కోటేశు తండ్రి.

పట్టుమని పదారేళ్ళు వచ్చేవ్వటికి— ఆ గూడెం మొత్తంమీద పోరంబోకు సన్నాసిగాను, రౌడీ కోటిగాడుగానూ ముద్ర వేయించుకున్నాడు కోటేశు.

అట్లాంటి కోటేశు మొన్నామధ్య రైతుల్తో తగువు వేసుకున్నాడు.

"ఊళ్ళో సైడు కాలవలు తీసి రోడ్లు యెయ్యగాలేనిది- గూడెంలో మాత్రం యెందుకు యెయ్యకూడదు?" అని వాళ్ళని నిలదీశాడు.

"మీరేనా మనుషులు, మేం కాదా?" అని అడిగాడు.

గూడెం జనాన్నంతా గుంపు చేసుకొని "రేయ్! మనమంతా ఒక్కటి అని వెర్రి కేకలేశాడు.

ఆ తెల్లవారి ప్రెసిడెంటు గారు కోటేశును రమ్మని కబురంపారు. యింటికి వచ్చిన కోటేశుకు చాపయిచ్చి కూర్చోమని మర్యాదచేసి మాట్లాడాడు.

"ఏంటిరా? కోటిగా...." అన్నాడు.

"ఏముందీ–? అన్నాడు కోటేశు.

"అహ? అదిగాదు. ఎలక్షన్లు వస్తున్నాయిగదా. గూడానికి పంచాయితీ మెంబరుగా నిలబడతావేందీ–?" అని అడిగాడు ప్రెసిడెంటు.

"ఎట్టా—?!" అన్నాడు కోటేశు.

"ఎట్టా ఏముంది, మామూలుగానే" అన్నాడు ప్రెసిడెంటు.

"నాకు ఎందుకు మెంబరూ?" అన్నాడు కోటేశు.

"నీకు ఎందుకు? మెదలకుండా వుండు. నేను చూసుకుంటాలే మిగతాది అంతా." అన్నాడు ప్రెసిడెంటు.

యింటికి బయలుదేరాడు కోటేశు.

"ఒరే; కోటేశూ !" అన్నాడు ప్రెసిడెంటు.

"ఏందండీ!" అన్నాడు కోటేశు.

గూడెంలో సైడు కాలవలు తీసి రోడ్లు వెయ్యటానికి పంచాయితీలో ఫండ్సు లేవురా!" అన్నాడు ప్రెసిడెంటు.

"ఫండ్సు అంటే యేందీ ?" అడిగాడు.

"అదేరా, డబ్బు."

"మా మంద ఊరుకోదేమో," అన్నాడు కోటేశు.

"నీకు యెందుకు ? నువ్వు మెదలకుండా వుండు, నేను చూస్కుంటాలే మిగతాది అంతా," అన్నాడు ప్రెసిడెంటు.

పంచాయితీ మెంబరు అయిన తరువాత తెల్లబట్టలు వాడేవాడు కోటేశు. ప్రొద్దున్నే చద్దన్నం తిని ప్రెసిడెంటుతో పాటు బయలుదేరేవాడు. తాలూకాఫీసుకు, సమితి ఆఫీసుకు తిరగటం నేర్చుకున్నాడు 'గుడ్ మార్నింగ్' అట! అని ఎప్పుడనాలో తెలుసుకున్నాడు.

ఆ టైములోనే గూడెంలో ఒక రోజున ఒక పెద్ద తగూలాట జరిగింది. పిచ్చి తుమ్మచెట్లను గురించి వాటాలు తెగక



# పనికిరాని చదువులు

పి. (శ్రీక యమునా)



గూడెం మొత్తం రెండు వర్గాలుగా చీలి కొట్లాడుకున్నారు. చివరికి తీర్పుకోసం "కోటిగాడి దగ్గరికి పదండంటె పదండి" అని అనుకుని వచ్చారు. కోటేశు వాళ్ళకి బుద్ధి చెప్పాడు. "రేయ్! కోపాలు తగ్గిచ్చు కోండి. ఇప్పుడు మీకు మరీ ఒళ్ళు పొంగి వుంది. రేపు రండి మాట్టాడదాం". అన్నాడు.

మరి ఆ రాత్రి ఏం జరిగిందో యేమో- తెల్లవారి ఒక వర్గం వాళ్ళు "కోటిగాడి తిత్తితీస్తాం" అని కోటేశు యింటి మీదడి వచ్చారు. అయితే రెండో వర్గంవాళ్ళు "అడిమీద ఈగ వాలిందంటే మీ పెళ్ళా మెడలో పుస్తెలు తెగిపడతయ్ రరే!" అని కొమ్ముకాచారు. ఇంతలో కోటేశు ఎస్. ఐ.నీ. పోలీసుల్నీ వెంటబెట్టుకుని వస్తున్నట్టు కబురు ఆఘమేఘాల మీద వ్యాపించింది.

ఎక్కడి వాళ్ళక్కడ మాయమయ్యారు.

ఆ సాయంత్రం యింట్లో ఎస్- ఐ.నీ. పోలీసుల్నీ పెట్టుకుని - నడిబజార్లో నిలబడి ఎదురు వర్గం వాళ్ళ పైన దుమ్మెత్తి పోశాడు కోటేశు.

"రేయ్! నా యింటిమీదికి వస్తార్రా.?" అన్నాడు.

"నన్నూ డబ్బుగడ్డితినానా డంటా' రా?" అన్నాడు.

"ఎస్.ఐ.గారు ఎవురనుకున్నార్రా—? నా ఫ్రెండు" అన్నాడు.

"నీతో మాకెందుకు వైరం?" అనుకున్నారు ఎదిరి వర్గం వాళ్ళు.

"రెక్కాడితేగాని డొక్కాడదు. నీతో పాటు లగెత్తాలంటే మా కెక్కడిజరుగుద్ది" అని అనుకుని సరిపెట్టుకున్నారు.

అయితే తాలూకాఫీసులో తాసీల్దారు సంతకం కోసం బడిపిల్లల స్కాలర్ షిప్పు ఫారాలు తీసుకుపోవాలన్నా. పది రూపాయలు చేబదులు కావాలన్నా అన్ని

సినీ తారలు
శ్రీదేవి,సుజాత,జయసుధ,జయప్రదం ఫొటోల సెట్టు 5రూ.ఎయన్నార్,ఎన్టీఆర్, శోభన్‌బాబు,కృష్ణ,కృష్ణంరాజుల ఫోటోల సెట్టు 6రూ. తెలుగు,హిందీతారల అడ్రసులు(ఫోనునంబర్లతోసహా) గల పుస్తకం 2రూ.ఎం.ఓ.చేయండి!
వై.కె.మూర్తి
దాసరివారివీధి, విజయవాడ-2

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్

వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం,నరముల బల హీనత, శీఘ్ర స్ఖలనము లకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700. 1010

డబ్బులేదు-ఉద్యోగంలేదు-రాబడిచాలదు ఏంచేయాలని బాధపడుతున్నారా చదవండి
అంబడిపూడి పుస్తకాలు
బుద్ధివికాసానికి...సమస్యాపరిష్కారానికి..
1) సినిమాలలో నటించడమెలా రూ 5/-
2) వ్యాపారాభివృద్ధికి ఏమిచేయాలి రూ10/-
3) డబ్బు సంపాదించడమెలా - రూ 5/-
4) లక్షలు సంపాదించడమెలా - రూ 5/-
5) గెలుపు నీదే — రూ 5/-
6) అరచేతిలో వైకుంఠం - రూ 5/-
(అందరినీ నమ్మించడమెలా?)
7) శుభశకునాలు — రూ 3/-
8) ఉద్యోగాలు కావాలా - రూ 3/-
రూ 43/రూ పంపినవారికి పై పుస్తకాలు రిజిష్టర్డు పోస్టులో పంపుతాను. వి.పి.పద్ధతి లేదు
జలజ ప్రచురణలు
విజయవాడ-3



టికి రాసురాసు కోటేశ్ దిక్కయ్యేవాడు గూడెంలో అందరికీ. చివరికి గూడేనికంత టికీ మాటంటేది చక్రవర్తి అయ్యాడు కోటేశు. అందుకనే.

"నేను మీవాణ్ణిరా!" అనేవాడు కోటేశు.

"మీ కులపువాణ్ణిరా."

"మీ బాగే నా బాగురా."

అయితే చిత్రంగా ప్రెసిడెంటుకూ— కోటేశుకూ 'రేషన్ దుకాణం' విషయంలో రవరవలు పుట్టినయ్.

"మా గూడేనికి సహకారటివ్ దుకాణం కావాలి" అన్నాడు కోటేశు.

"మా హరిజనులకు రైతులు పంచదార అందనివ్వరు. అంచేత మాది మాకు కావాలి" అని తాసీల్దారుకు మహజరు సమర్పించాడు. మొత్తానికి సాధించాడు. మొదటి దఫా తనే దగ్గరుండి అన్నీ సక్రమంగా పంచాడు. రెండో దఫా కోటా శాంక్షన్ అయినపుడు. తాలూకాఫీసు ఆవరణలోనే ప్రెసిడెంటుకూ, కోటేశుకూ మాటా మాటా కలిసింది.

"ఏమోయ్ !" కోటేశూ !" అన్నాడు ప్రెసిడెంటు.

"గుడ్‌మార్నింగ్" అన్నాడు కోటేశు.

"కోటా ఎవరి పేరన వున్నది?" అడిగాడు ప్రెసిడెంటు.

"నా బామ్మర్ది పేరన" అన్నాడు కోటేశు.

"అహా. అలాగా.... సరే.... పంచుతున్నావా?" అన్నాడు ప్రెసిడెంటు.

"పంచక?! ఉంచుకుంటాననా మేంది?" అన్నాడు కోటేశు.

"ఉంచుకోవటం యెందుకు? అమ్ముకో వచ్చు" అన్నాడు ప్రెసిడెంటు.

ఆలోచనలో పడ్డాడు కోటేశు.

"రేటెంత?" అన్నాడు.

"ఎంతకో ఒకంత. నువ్వు పంచుతానంటివిగదా?" అన్నాడు ప్రెసిడెంటు.

"పంచుతానంటే పంచుతానా యేంది?" అన్నాడు కోటేశు.

రేట్లు- బేర సారాలు ముగిసాక.

"వచ్చిన వోటాలో యెంత అమ్మితావ్ ?" అన్నాడు ప్రెసిడెంటు.

"మొత్తం." అన్నాడు కోటేశు.

"బొత్తిగా అన్యాయంరా కోటేశూ. సగం అయినా పంచాలి. గూడెం జనం వూరుకోరు." అన్నాడు ప్రెసిడెంటు.

"నా యిష్టం. నేను వాళ్ళవాణ్ణి. అంతా నే చూసుకుంటా" అన్నాడు కోటేశు.

అయితే కోటా పంచలేదని గూడెంలో కలకలం రేగింది. కుర్రకారు ఏదో కాగితాలు గట్రా అంటే వాళ్ళ పెద్దవాళ్ళు చీవాట్లేసి వాళ్ళ నోళ్ళు మూయించారు.

"కోటేశు మనోడురా. మన కులపోడు. వాణ్ణినమ్మక ఎవుణ్ణి నమ్ముతా?" మవి విలదీశారు.

ఆ రోజు అసెంబ్లీ ఎలక్షన్ల సందర్భంగా గూడెం మొగదల్లో మీటింగు యేర్పాటు చేశారు. వేదికమీద కాబోతాడు అనుకున్న యమ్.యల్.ఎ. ప్రెసిడెంటుగారూ, కోటేశూ ప్రక్క ప్రక్కనే ఆసీనులయ్యారు. అప్పుడు కోటేశుని చూసి

గూడెం జనం అంతా గుసగుసలు బొయ్యారు.

"పోరంబోకు సన్నాసి అవుతాడనుకున్నాడు - ఐదెకరాలు పోరంబోకు నేల సాగుచేత్తన్నాడు." అన్నాడు ఒకడు.

"ఈళ్ళ అయ్య బతికుండగా గంజి నీళ్ళక్కరువాచేవాళ్ళు. ఇప్పుడు లేచి పైసా పని చెయ్యకండా పరమాన్నం తింటున్నాడు" అన్నాడు ఒకడు.

"వాడికేమయ్యా! గుడిసె పీకి ఇల్లు కట్టాడు." అన్నాడు ఒకడు.

కోటేశు యింటి పక్కనవున్న వెంకటేశు తండ్రి ఆలోచనలో పడ్డాడు. "ఇదంతా ఎట్టా జరిగినట్టు? నా కొడుకు బుద్ధిగా సదూకోని, యీదురోమంటూ బడి పంతులు గిరీ యెలగబెడుతున్నాడు. వాడి బతుకు అంతకన్న యెదిగేదిలేదు. తరిగేది లేదు. మొన్న మొన్నటిదాకా నాకొడుకుని చూసి కుళ్ళిపొయ్యేవాడు యీళ్ళ అయ్య 'నా కొడుకు ఒట్టి పనికిమాలినోడు అయ్యాడో' అని మొత్తుకునేవాడు. యియ్యాల్టి రోజున యీడొక పెద్ద మొనగాడు అయ్యాడు. అసలు నా కొడుకు చెయ్యలేనిది యేమిటి? ఈడు చేస్తన్నది యేమిటి? ఏంచేసి యీడింత గనుడు అయ్యాడు?" అనుకున్నాడు.

మైకులోనించి కాబోయే యమ్. యల్. ఏ. ఉపన్యాసం గూడెం అంతా గంట కొట్టినట్టు వినపడుతున్నది.

"ఈ వాడ హరిజన నాయకుడైన కోటేశ్వరరావుగారంటే నాకు చాలా అభిమానం వున్నది. మీకు యే పనులు కావాలన్నా వారికి చెప్పండి. వారు నాకు చెబుతారు. నా శాయశక్తులా చేస్తాను."


ఆ మాట వినగానే మంచంలో నిద్రపట్టక దొర్లుతున్న వెంకటేశుకుమంచిఆలోచన ఒకటి వచ్చింది. ప్రక్క మంచం పైన పడుకుని వున్న తండ్రిని పిలిచాడు.

"అయ్యా! నాకు రోజూ ప్రక్కవూరికి పోయి రావాలంటే యాతనగా వున్నది. మన వూరికి బదిలీఅయితే బాగుండును. నువ్వొకసారి కోటేశుతో మాట్లాడిచూడు. పైవాళ్ళతో మాట్లాడతాడు." అని అడిగాడు.

తండ్రి ఏమీ మాట్లాడలేదు. తనలో తను మాత్రం అనుకున్నాడు.

"నా కొడుకు చెయ్యలేకపోయినది యేమిటి? ఆ పోరంబోకు కోటిగాడు అటు పుల్లతీసి ఇటు పెట్టకుండా చేస్తున్నదేమిటి? మావాడు వాడికాళ్లు పట్టుకోమంటం యేమిటి? అసలిదంతా ఏమిటి....?"


రూపానికి రూపం-గుణానికి గుణం!




ఫిలిప్స్
వేలియంట్ 4 బ్యాండ్లు
• ఫుడ్ ఫాయిల్ ప్రింటెడ్ గ్రిల్
• స్లైడ్ కంట్రోల్స్
• క్రోమ్ పుష్ బటన్లు
• సులభంగా కరంటుకు మార్చుకోవచ్చు

రూ. 615

*సిఫారసు చేయబడ్డ వెల, ఎక్సైజ్ డ్యూటీతో సహా. స్థానిక పన్నులు అదనం.

ఆడియోవిజన్, ప్రకాశం రోడ్. విజయవాడ—2. ఫోన్ : 76369. Ganesh



పదిహేనురోజులకు డ్రా ప్రతినెలలో 8 మరియు 23 తేదీలలో

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లాటరీ

3 మొదటి బహుమతులు
రూ. 1,00,000 ఒక్కొక్కటి

మొత్తము బహుమతుల విలువ: రూ. 6,00,000
బహుమతుల మొత్తము : 33,504

3 సిరీసులకు చేర్చి:

| | | | |
|---|---|---|---|
| 3 మొదటి బహుమతులు | రూ. | 1,00,000/- | ఒక్కొక్కటి |
| 3 రెండవ బహుమతులు | రూ. | 15,000/- | ఒక్కొక్కటి |
| 3 మూడవ బహుమతులు | రూ. | 5,000/- | ఒక్కొక్కటి |
| 15 నాల్గవ బహుమతులు | రూ. | 1,000/- | ఒక్కొక్కటి |
| 30 ఐదవ బహుమతులు | రూ. | 500/- | ఒక్కొక్కటి |
| 150 ఆరవ బహుమతులు | రూ. | 100/- | ఒక్కొక్కటి |
| 300 ఏడవ బహుమతులు | రూ. | 50/- | ఒక్కొక్కటి |
| 3,000 ఎనిమిదవ బహుమతులు | రూ. | 10/- | ఒక్కొక్కటి |
| 30,000 తొమ్మిదవ బహుమతులు | రూ. | 5/- | ఒక్కొక్కటి |

త్వరపడండి! నేడే మీ టికెట్ కొనండి

టికెట్ ఖరీదు రు. 1/-

ఎం.వి.యస్. ప్రసాదరావు, I.A.S.,
డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్, అండ్
డైరెక్టర్ ఆఫ్ స్మాల్ సేవింగ్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
10-1-495/2/1, ఎ.సి.గార్డ్స్, హైదరాబాద్-500 004.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లాటరీలు

ASP/B/T/8120